




# కరపత్రం

SINCE 2014

మంగళవారం జూలై 14, 2026 | సంపుటి : 2 | సంచిక : 272 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4





## కేంద్ర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

### పార్లమెంటులో వివిధ సమస్యలపై ప్రస్తావించాలి

- మెట్రో, ట్రిపుల్ ఆర్ తదితర అంశాలపై అనుమతులు రాబట్టాలి
- ఎంపీలతో ప్రజాభవన్‌లో సిఎం రేవంత్ భేటీ
- ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు
- సమావేశంలో సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు హాజరు



**హైదరాబాద్,జులై13 :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉంటేనే తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించగలం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. హైదరాబాద్ కు ఎఐఓ ను తీసుకురావాలి. ఇందుకు బీజేపీ ఎంపీలు చొరవ చూపాలన్నారు. మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. మెట్రో విస్తరణకు సంబంధించి రుణాల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. ఆర్ఆర్ఆర్ భూసేకరణ ఒక కొలిక్కి వచ్చింది.. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని దాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉందన్నారు. మూసీ పునరుజ్జీవానికి సంబంధించి కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కోసం అనుమతులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. సాగునీటికి సంబంధించి తుంగభద్ర గేట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఆర్ పాటిల్ తో చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇవ్వాల్సి ఉంది. డిండి-30 టీఎంసీలకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు-90 టీఎంసీలకు ఔక్షఅ ఇవ్వాల్సి ఉంది. 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చు.గోదావరి, కావేరి నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది. కేంద్రం సహకరిస్తే కేంద్రం సహకరించిందని మేం నిరభ్యంతరంగా చెబుతాం. కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ఒప్పుకునేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవని అన్నారు. తుమ్మిడిహట్టి, పోర్ట్ కనెక్టివిటీ, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్ట్స్ కు సంబంధించిన అనుమతులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఎంపిలతో భేటీలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపిలతో పాటు బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.



### సుప్రీం సాక్షిగా బయటపడ్డ

## రేవంత్ వైఫల్యం

- బనకచర్లపై పిటిషన్ అంతా తప్పులదడక
- గురువు చంద్రబాబు కోసమే డ్రామాలు
- మరోమారు మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**సంగారెడ్డి,జూలై13 :**
రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు సుప్రీంకోర్టు సాక్షిగా బయటపడ్డాయని మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మొదటి నుంచి రాజకీయ కాంక్ష తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని ధ్వజమెత్తారు. తన రాజకీయ గురువు చంద్రబాబు కి గురుప్రదక్షిణ చెల్లించుకునేందుకే సీఎం రేవంత్ ఆరాటపడుతున్నారని విమర్శించారు. గోదావరి, నల్లమల కేసులో సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి మొట్టికాయలు వేసిందని, కావాలనే లోపాలతో కూడిన కేసును వేయడం వల్లే ఈ కేసు నిలువదని ఉన్నత న్యాయమూర్తులు చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో చేస్తున్నట్లు చూపించుకోవడానికి కేవలం బ్యాక్ డేట్ ఉత్తరాలు రాసిందని ఎద్దేవా చేశారు.గోదావరి బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని మొదటి నుంచి బీఆర్ఎస్ మొత్తుకుంటూనే ఉందని హరీష్ రావు తెలిపారు. చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కు అయ్యారని చెప్పడానికి ఇంకేం ఆధారాలు కావాలి? 'నువ్వు కొట్టినట్టు చెయ్.. నేను తిట్టినట్టు చేస్తా' అన్నట్లుగా రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు. రేవంత్ కేవలం ఉద్యమ ద్రోహినే కాదు, తెలంగాణకు జలద్రోహిగా కూడా మారిపోయారు' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బనకచర్లపై సమావేశానికి వెళ్లనని చెప్పిన రేవంత్, ఆ తర్వాత దొంగచాటుగా వెళ్లారని ఆరోపించారు. పైగా చంద్రబాబుకు అత్యంత నమ్మకస్తుడైన, తెలంగాణ ద్రోహి అయిన ఆదిత్యనాథ్ దాస్‌ను కమిటీలో ఎలా నియమిస్తారని నిలదీశారు.

మిగతాద్ది 2 లో



## విద్యార్థుల్లో కులవివక్షను దూరం చేస్తున్నాం

- యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యాభివృద్ధి
- ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సిఎం రేవంత్

**హైదరాబాద్,జులై13 :**
జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు.

2 లో



## జాడలేని వర్షాలు... ముఖం చాటేసిన మబ్బులు

### మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,జూలై13 :**
తెలంగాణలో జులై నెలలోనూ ఎండలు తీవ్రత మళ్లీ మెల్లగా పెరుగుతోంది. వర్షాలు ముఖం చాటేయంతో ఎండలు కొనసాగుతున్నాయి. సాధారణంగా ఈ కాలంలో వర్షాలు కురవాల్సి ఉండగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగాయి.

### స్వలాభం కోసం కెసిఆర్

## దిగజారుడు రాజకీయాలు

- » ఎన్టీఆర్ ప్రాపకం కోసమే కొడుక్కు తారకరామారావు పేరు
- » భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపాటు



**హైదరాబాద్,జూలై13 :**
కెసిఆర్ రాజకీయ జీవితమంతా పాప పంకిలమేనని, అవసరానికి తగ్గట్లుగా ఊసరవెల్లి తీరులో నడిచిన ఘనుడని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టికెట్ కోసం కొడుకు పేరు మార్చిన ఘనత కేసీఆర్ ది అంటూ వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌ను కాకా పట్టేందుకు కొడుకు పేరును తారకా రామారావు అని పెట్టుకున్నాడని అన్నారు. మంత్రి పదవి రాలేదనే కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చారన్నారు. చంద్రబాబు కూడా మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారని అన్నారుపార్టీ పెట్టి ఎలక్షన్లు, కలెక్షన్లు చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రక్తదాహం, ధనదాహం, అధికార దాహం ఉందని విమర్శించారు.

మిగతాద్ది 2 లో

## సింగరేణి అధికారుల సమస్యలపై సత్వర నిర్ణయం

- » సింగరేణి యాజమాన్యానికి భట్టి విక్రమార్క ఆదేశాలు



**హైదరాబాద్,జులై13 :**
సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల వేతన సవరణ, పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ అమలుకు సంబంధించి అధికార సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తులను ప్రాధాన్యంగా పరిగణించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తాడిచర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడంలో భట్టి విక్రమార్క పోషించిన కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలుపుతూ సింగరేణి అధికార సంఘం నాయకులు ఆయనను కలిశారు.

మిగతాద్ది 2 లో



2లో..

## సాధ్యమైనంత మేర గోదావరి జలాల వినియోగం

- మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక మేరకు నడుచుకుంటున్నాం
- సమ్మక్క ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు

**ములుగు,జులై13 :**
రాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాలను సాధ్యమైనంత మేర వినియోగించు కోవాలని నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

## నరహంతకుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

- రంగారెడ్డి జిల్లా పెంజర్ల పొలాల్లో మృతదేహం
- స్థానికుల సమాచారంతో రాజ్‌కుమార్ గుర్తింపు
- మృతదేహం పక్క పాయిజన్ బాటిల్ లభ్యం
- శవం పక్కనే ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు
- హత్యకు ముందు వీడియో కాల్ రికార్డు చేసిన హంతకుడు

2లో..



**రంగారెడ్డి,జూలై13 :**
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన షాబాద్ ఆరు హత్యల కేసులో నరహంతకుడు రాజ్‌కుమార్ (29) మృతిచెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలోని ఓ వెంచర్‌లో అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని రాజ్‌కుమార్‌గా నిర్ధారించారు.

## ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధం

- » మూడు దశల ముందస్తు కార్యాచరణ
- » ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తలతో మంత్రి తుమ్మల ఉన్నతస్థాయి సమీక్ష
- » కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండాలి
- » వాతావరణ, భూగర్భజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై బులెటిన్ విడుదల
- » 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్-నినోపై రైతులకు ప్రత్యేక అవగాహన
- » రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు



మిగతాది 2లో

## సింగరేణిని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, కాంగ్రెస్

- » గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు
- » అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది
- » సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం,జూలై13 :**
సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని తెలిపారు.

మిగతాద్ది 2 లో

## సిఎం రేవంత్ దిగజారుడు భాష బూతుపురాణాలు సరికాదు

### ఎంపి ఈటెల రాజేందర్ హితవు



**హైదరాబాద్,జులై13 :**
రాష్ట్ర చరిత్రలో అత్యంత దిగజారుడు భాష మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడేనని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గత కొద్ది రోజులుగా ప్రతిపక్షాలను అందునా బీఆర్ఎస్ లక్ష్యంగా బూతు పురాణం అందుకుంటున్న సీఎం తీరుపై ఆయన స్పందించారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద నీళ్లు 94 మీటర్లు లేకున్నా కేవలం రూ.2 కోట్లతో కాఫర్ డ్యామ్ నిర్మించి నీళ్లు లిఫ్ట్ చేయొచ్చు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్, కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల–2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ సమయంలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం పక్రియ లేకుండానే సింగరేణికి తాడిచర్ల–2 బొగ్గు బ్లాక్ను కేటాయించిందని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్–8 నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, మరో 40 నుంచి 50 సంవత్సరాల వరకు సింగరేణి అవసరాలను తీర్చగల సామర్థ్యం ఉందని చెప్పారు. సింగరేణి సమస్యలను తాను పలుమార్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి వివరించానని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారపూరిత నిర్ణయాలు, సింగరేణిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడమే సంస్థ పరిస్థితి దిగజారడానికి దారితీసిందని విమర్శించారు.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. సింగరేణి నుంచి తీసుకున్న బొగ్గు, విద్యుత్ బకాయిలను చెల్లించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.24 వేల కోట్ల అప్పు మిగిల్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 49 శాతం వాటా ఉన్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి అభివృద్ధి కోసం కేంద్రాన్ని సమర్థవంతంగా సంప్రదించలేదని, ఈ రెండు పార్టీలు సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# నరహంతకుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఓ బాలికను వేధించిన వ్యవహారంలో తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ శుక్రవారం అర్ధరాత్రి ఉన్మాదిగా మారి నరమేధం సృష్టించాడు. తొలుత బాలిక తల్లి, నానమ్మలను కత్తిపోట్లతో కడతేర్చాడు. తర్వాత నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బాలికను గొంతుకోసి చంపేశాడు. అనంతరం ఇంటికెళ్లి భార్య, నిద్రిస్తున్న కన్న బిడ్డల గొంతుకోసి కర్కశంగా హతమార్చాడు. మొత్తం అరగంట వ్యవధిలో మూడు ప్రాంతాల్లో ముగ్గురు మహిళలు, ఓ బాలిక, ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారుల్ని కిరాతకంగా అంతమొందించాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు 14 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. హైదరాబాద్–బెంగళూరు హైవేల్లోని హోటళ్లు, లాడ్జీలు, దాబాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. నిందితుడి కుటుంబసభ్యులు, సన్నిహితులను ప్రశ్నించారు. ఈ క్రమంలో సోమవారం పెంజర్లలో రాజ్‌కుమార్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతికి ముందు రాజ్‌కుమార్ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. మృతదేహం పక్కన ఉన్న అతడి మొబైల్ ఫోన్‌లో ఈ వీడియోను గుర్తించినట్లు ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. రాజ్‌కుమార్‌కు బెట్టింగ్ అలవాటు ఉందని.. దీనికోసం 16 సిమ్‌లు వినియోగించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా అప్పుల బాధతో జీవితంపై విరక్తి కలిగిందని.. ఓ అమ్మాయిని నమ్మి చాలా మోసపోయానని సెల్ఫీ వీడియోలో రాజ్‌కుమార్ పేర్కొన్నాడు. 2.26 సెకన్ల నిడివి గల ఈ వీడియోను మీడియా ప్రతినిధులకు సీపీ చూపించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో బాలిక సహా ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఆ కేసు హంతకుడు రాజ్‌కుమార్ మృతదేహం అతని మేనమామ ఊరు కొత్తూరు మండలం పంజర్లలో లభ్యమైనట్లు చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు సమీపంలోని ఓ వెంచర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మృతదేహం రాజ్‌కుమార్‌దేనని డీసీపీ ధ్రువీకరించారు. రాజ్‌కుమార్ పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని డీసీపీ పేర్కొన్నారు. ఘటనాస్థలిలో పాయిజన్ బాటిల్ లభ్యమైందని తెలిపారు. ఆ ఆధారాలను సేకరించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. కాగా, షాబాద్‌లో జరిగిన ఆరుగురి హత్యల ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడి కోసం

పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఈరోజు అతడి మృతదేహం లభ్యమైంది.

సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్‌కు సంబంధించిన పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జూన్ 12న పోక్సో కేసులో కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో అతడు కోర్టులో చేసిన వాదనలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బెయిల్ విచారణ సందర్భంగా.. తనపై నమోదైన పోక్సో కేసు తప్పుడు కేసు అని రాజ్‌కుమార్ కోర్టుకు తెలిపినట్లు సమాచారం. బాధిత బాలిక తండ్రి తన వద్ద అప్పు చేశాడని, ఆ డబ్బులు తిరిగి అడిగినందుకే తనపై కేసు పెట్టారని వాదించాడు. ఫిర్యాదు చేసిన రోజు తాను అక్కడే లేనని, ఆ సమయంలో భార్యతో కలిసి ఆస్పత్రికి వెళ్లినట్లు కోర్టులో తెలిపాడు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. మైనర్ బాలికకు సంబంధించిన కేసు నమోదైన తర్వాత రాజ్‌కుమార్ కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయి. ఈ వ్యవహారం తర్వాత అతడి భార్య సరిత విడాకులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఇదే విషయంపై రాజ్‌కుమార్ తీవ్ర ఆగ్రహానికి గురై, పలుమార్లు సరితను చంపేస్తానని బెదిరించినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. పోలీసుల దర్యాప్తు ప్రకారం.. హత్యలకు ముందు రాజ్‌కుమార్ సాధారణంగానే వ్యవహరించినట్లు గుర్తించారు. ఘటనకు కొన్ని గంటల ముందు తన కుమారుడితో కలిసి బయటకు వెళ్లి ఆడించడంతో పాటు హెయిర్ కటింగ్ కూడా చేయించినట్లు సమాచారం. అదే రోజు ఉత్సాహంగా ఇంటికి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులపై దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలపై సత్వర నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అధికారులకు సంబంధించిన వివిధ సమస్యలను త్వరగా పరిష్కరించేలా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయనను కోరారు. విజ్ఞప్తులపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ఉదయం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ ,గౌతమ్ పోట్రుతో సుదీర్ఘంగా సమీక్ష

నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇంధన భద్రతను అందించడంలో సింగరేణి కార్మికులు, అధికారులు విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారుల్లో ఎలాంటి అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికార సంఘం నాయకులతో చర్చించి వారికి భరోసా కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల విజ్ఞప్తులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, మారుతున్న ప్రపంచీకరణ పరిస్థితులు, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఈ దిశగా అధికార సంఘం నాయకులు కూడా అధికారుల్లో సానుకూల దృక్పథం, కార్యోన్ముఖత పెంపొందించేలా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. సింగరేణి సుస్థిర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను వివరించామని, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సత్వరమే పరిష్కరించాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడంపై వారు ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అధికారుల తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తూ, సంస్థ పురోగతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ఎల్-నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సన్నద్ధం

హైదరాబాద్,జులై13 :

ఎల్–నినో ప్రభావాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ లో భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మి÷–లలెట్స్ రీసెర్చ్, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధరంగ ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మూడు దశల కంటింజెన్సీ ప్రణాళికలను ఈ సమావేశంలో సమగ్రంగా పరిశీలించి, శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తుది కార్యాచరణపై మంత్రి చర్చించారు.ముందుగా వివిధ ఇన్స్టిట్యూషన్స్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు ఎల్–నినో పరిస్థితులను తట్టుకునేవిధంగా వారు వారు సిద్ధం చేసిన కార్యచరణను మంత్రికి తెలియచేశారు. ముఖ్యంగా కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా తట్టుకొనే పంటలు మరియు రకాలు, ఇప్పటికే సాగు చేసిన పంటలలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సమర్పించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి యాజమాన్య చర్యను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, జిల్లాల్లో అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అనుబంధరంగ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. తరువాత మాట్లాడిన వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎల్–నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవడం వంటి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రాతిపదికగా తీసుకుని మూడు దశల్లో రాష్ట్రవ్యాప్త కంటింజెన్సీ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా జిల్లా వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు. జూలై 15 వరకు వర్షాలు ఆలస్యమైతే 16.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, జూలై 30 వరకు ఆలస్యమైతే 13.82 లక్షల క్వింటాళ్లు, ఆగస్టు 15 వరకు వర్షాభావ పరిస్థితులు కొనసాగితే 12.70 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేసి ముందుగానే అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్షాభావ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సంయుక్తంగా పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాల్సిందిగా సూచించారు. శాస్త్రీయ విధానాలతో ఎల్–నినోను ఎదుర్కోవాలని, దీనికి సంబంధించి రాష్ట్రంలో విధానాన్ని అమలు చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యామ్నాయ పంటల కార్యాచరణ ప్రణాళిక, పొలంలోనే నేల తేమ సంరక్షణ చర్యలు, పంటల వైవిధ్యీకరణ వంటి శాస్త్రీయ విధానాలను అమలు చేయాలని ఆదేశించారు. వాతావరణ, భూగర్భజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై మండలాల వారీగా వారపు బులెటిన్ విడుదల చేయనున్నారు. ఎల్–నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలంటే వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మంత్రి తుమ్మల అన్నారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో ప్రతి వారం మండలాల వారీగా సమగ్ర వ్యవసాయ–వాతావరణ బులెటిన్ విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల లభ్యత, సాగునీటి పరిస్థితి, విద్యుత్ సరఫరా, పంటల స్థితి, రైతులు చేపట్టాల్సిన యాజమాన్య చర్యలతో పాటు నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో ఈ నెల, వచ్చే నెలకు సంబంధించిన వాతావరణ అంచనాలను విశ్లేషించి, ఆయా ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉండే నీటి నిల్వలు, ఖచ్చితమైన అంచనాలను కూడా బులెటిన్‌లో పొందుపరచాలని మంత్రి స్పష్టం చేశారు. ఇక్రిశాట్‌లో జరిగిన సమీక్షలో శాస్త్రవేత్తలు వర్షాకాలం ఆలస్యంగా ప్రారంభమవడం, దీర్ఘకాలిక పొడి పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక సూచనలు చేశారు. మూడు దశల కంటింజెన్సీ ప్రణాళికలకు అనుగుణంగా అవసరమైన విత్తనాలను ముందుగానే సమీకరించామని, మార్క్‌ఫెడ్, విత్తన సంస్థలు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్–నినో ప్రభావాలు, ప్రత్యామ్నాయ సాగు, నీటి యాజమాన్యం, నేల తేమ సంరక్షణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ పద్ధతులు, శాస్త్రవేత్తలు సూచించిన యాజమాన్య చర్యలపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి రైతు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో మార్గనిర్దేశర చేస్తారని చెప్పారు. ఎల్–నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా రైతు నష్టపోకుండా అవసరమైన ప్రతి చర్య తీసుకుంటాం. శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి వ్యవసాయ యాజమాన్య పద్ధతిని క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, వాటిని అమలు చేసే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకోవాలి. ప్రతి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతుకు అండగా ఉంటుంది.' అని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లేడ్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, కమిషనర్ కోఆపరేషన్ రాహుల్ రాజ్, హాకా ఎండి చంద్రశేఖర్, గిడ్డంగుల శాఖ ఎండి లక్ష్మీ, జితేష్ పాటిల్, అగ్రి, హార్టికల్చర్ యూనివర్సిటీల వీసీలు జానయ్య, రాజిరెడ్డి, ఇక్రిశాట్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ హరికిషన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వలాభం కోసం కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

అందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి పరిమితం చేశారన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ తెలిపారు. తెచ్చింది కాంగ్రెస్ నేతలన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి బలిదానాలకు బీఆర్ఎస్ కారణమైందని అంటూ ఆరోపించారు. పిట్ట కథలు చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. కమిషన్లు దండుకోవడం తప్ప ఎకరానికి కూడా కేసీఆర్ నీళ్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. 'పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది' అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సెటైర్ విసిరారు. 2009లో కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలోకి వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలూ ఒక్కటే అని.. ఈటల రాజేందర్‌ను ఎంపీగా గెలిపించింది బీఆర్ఎస్ అంటూ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. అందుకే బిజెపి ఎంపి ఇప్పుడు మళ్లీ బిఆర్ఎస్ గొంతుతో మాట్లాడుతున్నారని అన్నారు. కాళేశ్వరం పేరుతో నిధులు దండుకున్న వీరు మళ్లీ దానిగురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.

## జాడలేని వర్షాలు... ముఖం చాటేసిన మబ్బులు

మొదటిపేజీ తరువాయి

జులై రెండో వారంలోనూ సాధారణం కంటే సుమారు 3.5 డిగ్రీల సెల్సియస్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పగటి వేళల్లో ఎండ తీవ్రత పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, వచ్చే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్య సమస్యలున్న వారు అవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. అలాగే తగినంత నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం, ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## సుప్రీం సాక్షిగా బయటపడ్డ రేవంత్ వైఫల్యం

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డికి జల వనరులపై అవగాహన తక్కువ, ఆవేశం ఎక్కువ అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. గోదావరి నల్లమల సాగర్‌పై ఆంధ్రప్రదేశ్ టెండర్లను 11 డిసెంబర్ 2025 నాడే పూర్తి చేసిందని, దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం 16 డిసెంబర్ 2025న రిట్ పిటిషన్ వేసిందని హరీష్ రావు గుర్తుచేశారు. అది డిస్మిస్ అయిన తర్వాత గత 7 నెలలుగా ఈ ప్రభుత్వం ఏం చేస్తూ తమాషాలు చేస్తోందని ప్రశ్నించారు. నిన్న మొన్నటి వరకు రివ్యూలు చేయాల్సిన పాలకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో ముగ్గురు సీఎంల అజెండా ఏంటో రేవంత్ రెడ్డి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 'ఎన్ఓసీ' పేరిట తెలంగాణ ప్రయోజనాలను రేవంత్ ఏపీకి అమ్ముకుంటున్నారని, దీనిపై అసెంబ్లీని సమావేశపరిచి చర్చ జరపాలని, దొంగచాటుగా వ్యవహారాలు నడిపితే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బనకచర్ల విషయంలో రేవంత్ తీరు అనుమానాస్పదంగా ఉందని, అందుకే ఇవాళ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ సమావేశానికి వెళ్లలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టిగా ప్రశ్నించడం వల్లే ప్రభుత్వం దిగివచ్చి దేవాదుల మోటర్లను ఆన్ చేసిందని హరీష్ రావు స్పష్టం చేశారు. అయితే అక్కడ కూడా 2500 క్యూసెక్కుల నీటిని ఎత్తాల్సి ఉండగా, కేవలం 6 మోటర్లను మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. సమ్మక్క బ్యారేజీలో నీరు నిల్వ చేసుకుంటే పంపింగ్ చేసుకోవచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చాలా ముద్దుగా చెబుతున్నారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసలు ఆ సమ్మక్క బ్యారేజీని నిర్మించింది ఎవరో భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని, కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను వాడుకోవడం కూడా చేతకాక కాంగ్రెస్ నేతలు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

## విద్యార్థుల్లో కులవివక్షను దూరం చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సాధ్యమైనంత మేర గోదావరి జలాల వినియోగం

మొదటిపేజీ తరువాయి

సమక్క బ్యారేజ్‌లో గేట్లు మూసివేయడం వల్ల 71 మీటర్ల ఎత్తులో నీటి నిల్వలు ఉన్నాయని, అందువల్ల దేవాదుల ప్రాజెక్టు ద్వారా 7 మోటార్లతో నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమక్క సాగర్ ప్రాజెక్టును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ లెనిన్ వస్సల్ టోప్పో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సమక్క బ్యారేజ్, దేవాదుల ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రులు గోదావరి జలాల వినియోగం, కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కన్నెపల్లి పంప్‌హౌస్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించే వారికి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారని, వారి సూచనలను

పాటిస్తున్నామని తెలిపారు. పారే నీటినే ఎత్తుకునే అవకాశం ఉంటే మూడు బ్యారేజీలు ఎందుకు నిర్మించారో మాజీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 22 రిజర్వాయర్ల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని వెల్లడించారు. సమక్క బ్యారేజ్‌లో నీటిని నిల్వ చేస్తే పంపింగ్ సులభమవుతుందని చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నుంచి ప్రవహించే నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉన్నప్పుడు భారీ బ్యారేజీల నిర్మాణం ఎందుకు చేపట్టారో మాజీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఇంజినీర్ల సూచనల మేరకే ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. గతంలో నిర్మించిన అనేక డ్యామ్‌లు సురక్షితంగా ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన బ్యారేజీలు మాత్రం నాణ్యత సమస్యలతో నిలిచిపోయాయని ఆరోపించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా సాగు, తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండానే గత ఏడాది 84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని నిపుణుల కమిటీ ఇప్పటికే నివేదించిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ గత ప్రభుత్వ హయాంలోనే సూచించిందని గుర్తుచేశారు. డిజైన్ మార్పులు, నాణ్యతా లోపాల కారణంగానే ప్రస్తుతం ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. మేడిగడ్డపై ఐఐటీ బాంబే నిపుణులతో పాటు సైన్యం సహకారంతో సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నామని.. మరమ్మతులకు అవసరమైన నివేదికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చి పనులు పూర్తి చేస్తున్నామని, ప్రస్తుతం 7 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నామని చెప్పారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూలై 14, 2026

# వెలుగు చూసిన కాంగ్రెస్,పాకిస్తాన్ కుట్ర

# బయట పడ్డ తదియ నాటి చంద్రుడు

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

చంద్రుడు విదియనాడు కాకపోతే, తదియనాడు తానే బయటపడతాడు..అనే సామెత మీరు విని ఉంటారు.అది నిజమైంది.. ముంబై మహానగరం పై దాడి చేసిన పాకిస్తాన్ తీవ్రవాదుల యుద్ధాన్ని నిన్నటి వరకు కాంగ్రెస్ దాచి పెట్టే ప్రయత్నం చేసింది... కానీ నేడు నిజం తన్నుకుంటూ బయటకు వచ్చింది.

**నిప్పును మూటగట్టలేరు. నిజాన్ని దాచలేరు.**

కాంగ్రెస్ పార్టీ భారత దేశ స్వాభిమానాన్ని ఎప్పుడూ గౌరవించదు అనే విషయం ఇప్పుడు సాధికారంగా బయటపడింది.

- **2008 ముంబై ఉగ్రవాద దాడులపై (26/11) కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మాజీ అండర్ సెక్రటరీ శ్రీ రఘువేంద్ర విక్రమ్ సింగ్ మణి (RVS మణి) పలు సంచలన విషయాలను బహిరంగపరిచారు.**

ఈ ఇంటర్వ్యూ 2026 జూలై 12, ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు ANI పోడ్ కాస్ట్ ప్రసారమైంది.

**ఆయన రాసిన**

The Myth of Hindu Terror

హిందూ ఉగ్రవాదం అనే అపోహ అనే పుస్తకం తో పాటు వివిధ మీడియా ఇంటర్వ్యూలలో.. ముఖ్యంగా ANI పోడ్‌కాస్ట్ లో వెల్లడించిన ముఖ్యమైన వివరాలు కాంగ్రెస్ పార్టీ దేశభక్తిపై అనుమానాలు బలపడేలా ఉన్నాయి.

**ఫిక్స్ మ్యాచ్” ఆరోపణ**

(కాంగ్రెస్ – ISI బంధం)

26/11 ముంబై దాడులు అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ మరియు పాకిస్తాన్ గూఢచారి సంస్థ ల మధ్య జరిగిన ఒక “ఫిక్స్ మ్యాచ్” అని మణి తీవ్రంగా ఆరోపించారు.

**ప్రభుత్వ ప్రమేయంపై వ్యాఖ్యలు**

ఒక దర్యాప్తు సంస్థ..SIT అధికారి తనకు ముంబై దాడులు మరియు పార్లమెంటు దాడులు ఉగ్రవాద నిరోధక చట్టాలను POTA, UAPA బలోపేతం చేయడం కోసం అప్పటి ప్రభుత్వాలే వ్యూహాత్మకంగా నిర్వహించాయని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

అయితే, ఈ వ్యాఖ్యలపై ఆ తర్వాత పలు రాజకీయ దుమారాలు రేగాయి.

**హిందూ ఉగ్రవాదం**

హిందూ ఉగ్రవాదం పేరుతో ఒక కొత్త కుట్రకు ప్రణాళిక వేశారని అన్నారు.

కసబ్ సజీవంగా దొరకడం కానిస్టేబుల్ తుకారాం ఓంబ్లే ప్రాణాలర్పించి ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను సజీవంగా పట్టుకోకపోయి ఉంటే, ఈ దాడులను పూర్తిగా “హిందూ ఉగ్రవాదం”..భగవా ఆతంక్ గా చిత్రీకరించడానికి ప్రణాళిక జరిగిందని మణి వెల్లడించారు.




**నకిలీ గుర్తింపు కార్డులు**

దాడికి వచ్చిన ఉగ్రవాదుల చేతులకు హిందూ పవిత్ర దారాలు మొలతాడు,చేతికి కాషాయ దారాలు కట్టడం, హైదరాబాద్‌లోని కళాశాలలకు చెందిన నకిలీ హిందూ పేర్లతో ఉన్న ఐడెంటిటీ కార్డులను వారి వద్ద ఉంచడం ఈ కుట్రలో భాగమేనని ఆయన పేర్కొన్నారు.

**రాజకీయ ఒత్తిడి**

కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగానే దేశంలో ముస్లిం ఉగ్రవాద దాడులను కప్పిపుచ్చి, హిందువులను ఉగ్రవాదులుగా ముద్ర వేయడానికి ఫైళ్లలో మార్పులు చేయాలని తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు.

ఇంటెలిజెన్స్ సమాచారాన్ని నిర్లక్ష్యం చేయడం,ముందస్తు హెచ్చరికలు బేఖాతరు చేయడం జరిగిందని అన్నారు.

ముంబైపై సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాద దాడి జరిగే అవకాశం ఉందని భారత నిఘా వర్గాలు..Intelligence Inputs దాడులకు ముందే అనేక ఖచ్చితమైన హెచ్చరికలు పంపాయని మణి తెలిపారు.

**మంత్రిత్వ శాఖ వైఫల్యం**

అప్పటి హోం మంత్రిత్వ శాఖ మరియు ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఆ సమాచారాన్ని తీవ్రంగా పరిగణించలేదని, తద్వారా ఈ భారీ మారణహోమాన్ని ఆపలేకపోయారని ఆయన విమర్శించారు.

RVS మణి వెల్లడించిన ఈ వివరాలు దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ చర్చలకు దారితీశాయి.

- **ముంబై దాడులు కేవలం ఉగ్రవాద చర్య కాదు. అది భారత దేశ సార్వభౌమాధికారం పై జరిగిన దాడి. అది ఒక యుద్ధం.**

సముద్ర మార్గం ద్వారా, పాకిస్తాన్ నుండి ఓడలపై నేరుగా ముంబై చేరుకొని చేసిన దాడి ఒక ఘోరకలి.

- **ఇంతటి మారణ హోమాన్ని, యుద్ధాన్ని చులకన చేసి చూడడం ... భారతదేశ ప్రయోజనాల పట్ల కాంగ్రెస్ పార్టీ ఉదాసీన వైఖరి క్షమించరానిది.**

భారతదేశ విభజన నుండి నేటివరకు కాంగ్రెస్ అనుసరిస్తున్న పాకిస్తాన్ అనుకూల విధానాలు,ముస్లిం సంతుష్టీకరణ విధానాలతో మన దేశానికి జరిగిన నష్టం కొత్త తరం జెన్ జి కి తెలిసిపోతున్నది.

**ఇది శుభపరిణామం.**
**భారత్ మాతా కి జై**

## బీసీల అభ్యున్నతే తెలంగాణ సమగ్రాభివృద్ధికి బలమైన పునాది

- నూతన సీఎస్ సంజయ్ జాజుకు సమగ్ర వినతిపత్రం
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి కాలపరిమితితో కార్యాచరణ కోరిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

**కరపత్రం ప్రతినిది హైదరాబాద్, జూలై 13**

తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల (బీసీలు) సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతకు సంబంధించిన పెండింగ్ సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి బీసీలకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజ్జ సత్యం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో బీసీల పాత్ర అత్యంత కీలకమని, రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న ఈ వర్గాల అభ్యున్నతి లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం బీసీల సంక్షేమంపై ప్రకటిస్తున్న సానుకూల విధానాలు స్వాగతించదగ్గవేనని, అయితే వాటి అమలులో మరింత వేగం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల



చేయాలని, బీసీ సంక్షేమ శాఖకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేసి నిధుల విడుదలను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలు, సబ్సిడీ పథకాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ గురుకులాలు, హాస్టళ్లలో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంప్రదాయ బీసీ వృత్తులను ఆధునీకరించి మార్కెటింగ్, సాంకేతికత, ఆర్థిక సహాయంతో బలోపేతం చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా నూతన ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, బీసీలకు సంబంధించిన పెండింగ్ అంశాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని గుజ్జ సత్యం సూచించారు. అలాగే బీసీ సంక్షేమానికి సంబంధించిన విధానాల రూపకల్పనలో గుర్తింపు పొందిన బీసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, నిపుణులతో సంప్రదింపులు జరిపి, వారి సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందే విధానాలే దీర్ఘకాలిక ఫలితాలను ఇస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కేవలం ఒక వర్గం సంక్షేమానికి పరిమితం కాదని, అది తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, సామాజిక సమానత్వం, సమగ్ర పురోగతికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. నూతన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బీసీల సమస్యలను సానుకూలంగా స్వీకరించి సంబంధిత శాఖలతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని గుజ్జ సత్యం తెలిపారు. ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువస్తే లక్షలాది బీసీ కుటుంబాలకు న్యాయం జరుగుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో బీసీలు మరింత భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు. ఈ మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌత్ ఇండియా ఇన్‌చార్జ్ సూర్యనారాయణ, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు పండరి నాథ్, వెంకన్న, అశోక్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా చెస్ ఓపెన్ టోర్నీలో ప్రతిభ చాటిన భీమారం బాలుడు

**కరపత్రం ప్రతినిది బ్యూరో,జూలై 11**



ఈనెల 11, 12 తేదీల్లో తెలంగాణ చెస్ అసోసియేషన్, ఆల్ ఇండియా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కీర్తిశేషులు కన్నల్ సంతోష్ బాబు స్మారక ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్--2026లో హనుమకొండ జిల్లా 55వ డివిజన్ భీమారం గ్రామానికి చెందిన 10 ఏళ్ల కొక్కొండ విధాన్ష్ తేజ విశేష ప్రతిభ కనబరిచాడు. టోర్నమెంట్‌లో పాల్గొన్న విధాన్ష్ తేజ మొత్తం నాలుగు రౌండ్లలో విజయం సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాడు. చిన్న వయసులోనే చెస్‌లో ప్రతిభను ప్రదర్శిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమ నాయకుడు ఆకుల కుమార్, కొక్కొండ రాజేశ్వరరావు తదితరులు బాల క్రీడాకారుడిని అభినందించి, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.

## పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు

**కరపత్రం ప్రతినిది ముషీరాబాద్, జూలై 13**

నులి పురుగులను నివారించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదామని ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనోజ్ రెడ్డి పిలుపునిచ్చారు. నుల ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారుల్లో నులిపురుగుల సమస్య వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగులను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. పిల్లలు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, గోళ్లను చిన్నగా ఉంచుకోవడం, పరిశుభ్రమైన ఆహారం, తాగునీటిని వినియోగించడం వంటి అలవాట్లను పాటించాలని సూచించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం

- వెంటనే చర్యలు తీసుకోవాలి: బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి

**కరపత్రం ప్రతినిది హైదరాబాద్, జూలై 13**

తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పేరిట ప్రచారంలో ఉన్న ఆడియోలో సీనియర్ మహిళా నాయకురాలు, యాదవ సంక్షేమం కోసం దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈశ్వరమ్మ యాదవ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వస్తున్న ఆరోపణలను బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి తీవ్రంగా ఖండించారు. మహిళలను అవమానించే భాష ఏ సమాజానికీ శోభనివ్వదని, సమాజ సేవలో జీవితాన్ని అంకితం చేసిన మహిళా నాయకురాలిని కించపరచడం కన్నతల్లిని అవమానించినంత బాధ కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి నాయకుడు మహిళల పట్ల గౌరవం, సంయమనం, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి దేవస్థానం ట్రస్ట్ బోర్డులో ఈశ్వరమ్మ యాదవ్‌కు



సభ్యురాలిగా అవకాశం కల్పించడాన్ని జీర్ణించుకోలేక కొందరు యాదవ సామాజిక వర్గాన్ని అవమానించేలా, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోందని కుమారస్వామి పేర్కొన్నారు. ప్రభుత్వ నియామకాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, ఒక మహిళను లేదా ఒక సామాజిక వర్గాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయడం, కుల అహంకారాన్ని ప్రదర్శించే ధోరణి ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు బీసీ వర్గాల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దృష్టి సారించి వాస్తవాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకెళ్లి, మహిళల గౌరవాన్ని పరిరక్షించేలా పార్టీ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తిపై పార్టీ నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యాదవ సమాజానికి, బీసీ వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పేలా చర్యలు ఉండాలని కోరారు. మహిళల గౌరవం, బీసీ సమాజ ఆత్మగౌరవం, రాజ్యాంగబద్ధ సమానత్వ విలువలను కాపాడడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని దుంద్ర కుమారస్వామి అన్నారు. మహిళలను లేదా సామాజిక వర్గాలను అవమానించే వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని స్పష్టం చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలు వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీసే స్థాయికి వెళ్లకూడదని, సమాజంలో సామరస్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

## మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత

**కరపత్రం ప్రతినిది హన్మకొండ,జూలై 13**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.శ్వేత సోమవారం హన్మకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి,విధి నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద,హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కూడా పాల్గొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,శాఖల మధ్య సమన్వయం,ప్రజలకు మెరుగైన సేవల అందజేత,శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ,మహిళలు,చిన్నారుల భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్న పథకాలను సమన్వయంతో,పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపట్టి ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

## ఆరు హత్యల కేసులో దర్యాప్తు ముమ్మరం

## ప్రేమించి పెళ్లి చేసుకున్న సరితను మట్టుబెట్టడంపై ఆరా

**– తాగుబోతుగా మారడంతో విడాకులు కోరడంతోనే పగతో హత్య**

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో చోటుచేసుకున్న ఆరు హత్యల కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. పోలీసుల దర్యాప్తులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విడాకులు ఇవ్వమని అడిగిందన్న కారణంతోనే నిందితుడు రాజ్‌కుమార్ తన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేశాడని సమాచారం. తన విచ్చలవిడి జీవితానికి అడ్డువస్తుందనే కారణంతో ఆమెను అడ్డు తొలగించుకునేందుకు ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజ్‌కుమార్, సరిత కుటుంబసభ్యులు తెలిపిన మేరకు.. రాజ్‌కుమార్ ఇంటర్మీడియట్ చదివే సమయంలో సరిత దగ్గరకు ట్యూషన్ చెప్పించుకోవడానికి వెళ్లాడు. ప్రేమ పేరుతో ఆమెను వేధించటం మొదలెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న సరిత తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూడ్డం మొదలెట్టారు. సరితను పెళ్లి చేసుకోవాలన్న ఉద్దేశంతో రాజ్‌కుమార్ వచ్చిన సంబంధాలను చెడగొట్టాడు. వయసులో తనకన్నా ఆరేళ్లు పెద్దదైన సరితను 2018లో పెళ్లి చేసుకున్నాడు. డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్న రాజ్‌కుమార్.. బెట్టింగులు, జూదం వంటి వ్యసనాలకు బానిస అయ్యాడు. రెండు కోట్ల రూపాయలు అప్పులు చేశాడు. అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. చనిపోతానని బెదిరించటంతో అతడి తల్లిదండ్రులు కొంత పొలం అమ్మేసి అప్పులు తీర్చారు. ఆ తర్వాత తల్లిదండ్రులను నమ్మించి మొత్తం పొలం అమ్మేలా చేశాడు. జల్సాలకు, మద్యానికి బానిసైన రాజ్ కుమార్.. తరచూ మద్యం సేవించి సరితను వేధించేవాడు. రాజ్‌కుమార్ వేధింపులు తాళలేకపోయిన సరిత విడాకులు అడిగింది. దీంతో ఆమెపై పగ పెంచుకున్నాడు. శుక్రవారం రాత్రి సరితను, ఇద్దరు పిల్లలను హత్య చేశాడు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
మంగళవారం జూలై 14, 2026

# వరంగల్‌లో చోరీ,రోడ్డు ప్రమాదాలపై మూడు కేసులు నమోదు

కరపత్రం ప్రతినిది వరంగల్,జూలై 13

వరంగల్ నగరంలో చోరీతో పాటు రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రామన్నపేటకు చెందిన గుడూరు రాజేశ్వరి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి,సుమారు మూడు తులాల బంగారు గొలుసు,రూ.1,000 నగదు ఉన్న పర్సును అపహరించినట్లు ఫిర్యాదు చేశారు.చోరీకి గురైన ఆస్తి విలువ సుమారు రూ.2.11 లక్షలు ఉంటుందని ఆమె పేర్కొన్నారు.మరో ఘటనలో,పాపయ్యపేట చమన్ మసీదు సమీపంలో రోడ్డు దాటుతున్న ఆదిముల యాదలక్ష్మిని,మద్యం మత్తులో నిర్లక్ష్యంగా నడిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఆమెకు గాయాలయ్యాయి.ఇక హంటర్ రోడ్డులోని సంతోషి మాత ఆలయం వద్ద యూ–టర్న్ తీసుకుంటున్న స్కూటర్‌ను ఓ కారు ఢీకొనడంతో వృద్ధుడు అబ్దుల్ గఫూర్ తీవ్రంగా గాయపడ్డారు.ఆయనను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.మూడు ఘటనలపైనా సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి,దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్.శ్వేత

కరపత్రం ప్రతినిది హన్మకొండ,జూలై 13



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.శ్వేత సోమవారం హన్మకొండలో ని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి,విధి నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద,హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కూడా పాల్గొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు మెరుగైన సేవల అందజేత,శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ,మహిళలు,చిన్నారుల భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్న పథకాలను సమన్వయంతో, పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపట్టి ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను సకాలంలో అందించాలి కలెక్టర్ డా.సత్య శారద




కరపత్రం ప్రతినిది వరంగల్,జూలై 13

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల కుట్టింపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా స్థాయి యూనిఫాం స్టిచ్చింగ్ కమిటీని ఏర్పాటు చేశారు.
జిల్లా కలెక్టర్ డా.సత్య శారద కమిటీ చైర్‌పర్సన్‌గా,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి(డీఆర్‌డీఓ)నాగ పద్మజ కన్వీనర్‌గా,జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో)రంగయ్య నాయుడు సహ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు.సంబంధిత శాఖల అధికారులు సభ్యులుగా ఉండి యూనిఫాంల కుట్టింపు, నాణ్యత ప్రమాణాలు,పంపిణీ ప్రక్రియలను పర్యవేక్షించనున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు సకాలంలో అందేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి,యూనిఫాంల కుట్టింపు ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఓ నాగ పద్మజ,డీఈవో రంగయ్య నాయుడు,డీబీసీడబ్ల్యూవో పుష్పలతతో పాటు వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చొక్కారావు దేవాదుల ప్రాజెక్టును మంత్రులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



కరపత్రం ప్రతినిది బ్యూరో, జూలై 13



ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం దేవాదుల గ్రామంలోనీ జె.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డిలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సోమవారం సందర్శించారు. అనంతరం అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# దాతల సహకారంతో.. సీకేఎం కళాశాలలో స్కిల్ ప్లస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం

» స్కిల్ ప్లస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ





కరపత్రం ప్రతినిధి వరంగల్, జూలై 13

వరంగల్ నగరంలోని సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దేశ్‌పాండే ఫౌండేషన్, పూర్వ విద్యార్థులు దాతల సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 'స్కిల్ ప్లస్'కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం ప్రారంభించారు.కార్యక్రమానికి ముందు కళాశాల యాజమాన్యం మంత్రికి ఘన స్వాగతం పలికింది.అనంతరం మంత్రి చంద్రకాంతయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించిన అతిథులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.యువతలో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నెహ్రూ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు.దాతలు ఎన్.సి.మూర్తి,జీవన్ మూర్తి మాట్లాడుతూ.. స్వస్థల అభివృద్ధికి చేయూతనివ్వడం ఆనందంగా ఉందని,విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్,కళాశాల ప్రిన్సిపాల్ జి. పోశయ్య,మాజీ ప్రిన్సిపాల్ ఎ.ధర్మారెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# "విద్యార్థినుల ఆరోగ్యమే భవిష్యత్తుకు పునాది" - కౌన్సిలర్ పాతకాల మౌనిక-అనిల్

- కేశవపూర్ కస్తూరిబా బాలికల హాస్టల్‌లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
- ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన



కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూలై 13

"విద్యార్థినులు ఆరోగ్యంగా, దృఢంగా ఎదిగితేనే వారు విద్యలో రాణించి, సమాజం, దేశాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తారని, అందుకే విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల మౌనిక--అనిల్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మండలంలోని 15వ వార్డు కేశవపూర్ కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్‌లో ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల మౌనిక-అనిల్ విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రల స్వీకరణ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ మౌనిక-అనిల్ మాట్లాడుతూ.. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం, సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి అలవాట్లను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో రాణించి, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని విద్యార్థినులకు ప్రేరణనిచ్చారు. హాస్టల్ సిబ్బంది, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

# నులిపురుగు నివారణ మాత్రతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

- ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు చదువులో రాణించగలరన్న కలెక్టర్
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి





కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 13

ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన విద్యార్థులే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు. నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, పోషకాహారం శరీరానికి సక్రమంగా అందడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున సమయానికి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, భోజనం ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు ఆరోగ్యకరమైన జీవితానికి దోహదపడతాయని తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలు ఆరోగ్యానికి ఎలాంటి హాని కలిగించవని, భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో దోహదపడతాయని స్పష్టం చేశారు. ఈ. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు మాత్రలను నమిలి తీసుకుని జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు.

# ఎస్ఐఆర్ ఫారాలు పూర్తి చేసి ఓటు హక్కును పరిరక్షించుకోండి: సందెల విజయ్‌కుమార్

- 47వ డివిజన్‌లో ఇంటింటా అవగాహన కార్యక్రమం – ఫారాల నింపడంలో ఓటర్లకు కాంగ్రెస్ నాయకుల సహకారం



కరపత్రం ప్రతినిధి బ్యూరో, జులై 13

హనుమకొండ, జూలై 13: భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు బాధ్యతగా పాల్గొని, ఫారాలను పూర్తిగా నింపి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కాజీపేట మండలం 47వ డివిజన్ పరిధిలోని బాపూజీనగర్, డీజిల్ కాలనీ మెయిన్ రోడ్, శాంతినగర్, భవానీనగర్, బాలాజీనగర్ ప్రాంతాల్లో గల 144, 145, 146, 147, 169 పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తూ, ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం సూచించిన విధంగా ప్రతి ఓటరు అవసరమైన ధ్రువపత్రాలతో ఫారాలను సకాలంలో సమర్పించాలని కోరారు. ఫారాల నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే కాంగ్రెస్ నాయకులు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. 2002, 2025 ఓటరు జాబితాల్లోని వివరాలను పరిశీలించి కుటుంబ సభ్యుల సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంకా ఫారాలు సమర్పించని వారు ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. బీఎల్‌వోలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలు కచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.
3

# ముస్లిం సంక్షేమ సంఘం సమావేశంలో సామాజికవేత్తలు,సీనియర్ పాత్రికేయులకు ఘన సన్మానం



కరపత్రం ప్రతినిధి హనుమకొండ,జూలై 13

వరంగల్ ముస్లిం సంక్షేమ సంఘం నెలవారీ సమావేశం సంఘం అధ్యక్షుడు ముహమ్మద్ సిరాజ్ అహ్మద్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. సమావేశంలో సంస్థ నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ ప్రాజెక్టులు, సంస్థాగత అంశాలపై విస్తృతంగా చర్చించారు.సామాజిక సేవలు,ఉర్దూ పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.అమెరికాలో నివసిస్తున్న షానవాజ్ సాహిబ్,సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఉన్న అబ్దుల్ బారి సాహెబ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ సంఘం అభినందనలు తెలిపింది.విదేశాల్లో ఉన్నప్పటికీ స్వదేశ ప్రజల సంక్షేమానికి కృషి చేయడం ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధాల శాఖ నుంచి ఫ్రీలాన్సర్ అక్రిడిటేషన్ కార్డు పొందిన సీనియర్ జర్నలిస్ట్ అక్బర్ మొహియుద్దీన్ జియాను ప్రత్యేకంగా అభినందించారు. రెండు దశాబ్దాలుగా ఆయన అందిస్తున్న ప్రజాహిత పాత్రికేయ సేవలు ఉర్దూ జర్నలిజానికి గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే మెహర్'దినపత్రికకు అక్రిడిటేషన్ లభించిన సందర్భంగా నిజామాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మీర్జా ఫతేవుల్లా బేగ్‌ను కూడా అభినందించారు.భవిష్యత్తులో సామాజిక, విద్యా,దాతృత్వ కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజంలోని అన్ని వర్గాలకు సేవలందించేందుకు సంఘం కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు.సమావేశంలో ముహమ్మద్ అబ్దుల్ కలీం,చిష్టి హుస్సేని,ముహమ్మద్ సలీం అహ్మద్,సయ్యద్ అబ్దుల్ మజీద్,సయ్యద్ షా నవాజ్ అలీ హక్కానీతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.